
వివరాలు మెయిన్‌లో

**మే డే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేద్దాం..**


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 30 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06


# పది ఫలితాల్లో నల్లగొండ 98.47 శాతం ఉత్తీర్ణత

### జిల్లాలో 333 పాఠశాలలు శత శాతం ఫలితాలు

### మరోసారి బాలుర కంటే బాలికలు మెరుగైన ప్రతిభ



**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2026 మార్చి ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో నల్లగొండ జిల్లా అద్భుత ఫలితాలు నమోదు చేసింది.జిల్లా గత సంవత్సరాల కంటే మెరుగైన ఫలితాలు నమోదు చేయడం విద్యా శాఖకు గర్వకారణంగా మారింది. ముఖ్యంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్, సంక్షేమ పాఠశాలల్లో కూడా ఉన్నత ఫలితాలు రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనంగా నిలిచింది. బాలికలు మరోసారి బాలురకంటే మెరుగైన ప్రతిభ కనబర్చడం విశేషంగా నిలిచింది.జిల్లాలో 333 పాఠశాలలు శత శాతం ఫలితాలు సాధించడం విద్యా ప్రమాణాల పెరుగుదలకు సంకేతంగా భావిస్తున్నారు.జిల్లాలో మొత్తం 19,667 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందులో 19,366 మంది ఉత్తీర్ణులై 98.47 శాతం పాస్ శాతం సాధించారు. రాష్ట్ర స్థాయిలో మొత్తం పాస్ శాతం 95.15గా నమోదైన నేపథ్యంలో నల్లగొండ జిల్లా రాష్ట్ర సగటును మించి మెరుగైన ఫలితాలు నమోదు చేయడం విశేషం. బాలురలో 10,131 మంది పరీక్షలకు హాజరుకాగా 9,949 మంది ఉత్తీర్ణులై 98.20 శాతం సాధించారు. బాలికలు 9,536 మంది హాజరై 9,417 మంది ఉత్తీర్ణులై 98.75 శాతం నమోదు చేశారు.బాలుర కంటే బాలికలే మరోసారి మెరుగైన ఫలితాలు సాధించారు.జిల్లాలో మొత్తం 488 పాఠశాలలు ఉండగా,వాటిలో 333 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి. ప్రభుత్వ, ప్రైవేట్, సంక్షేమ,ఆశ్రమ,మోడల్,కస్తూర్బా తదితర అన్ని విభాగాల పాఠశాలలు విశేష ప్రతిభ కనబర్చాయి.

**యాజమాన్యాల వారీగా ఫలితాలు ఇలా**

ప్రైవేట్ పాఠశాలలు జిల్లాలో అత్యధికంగా 169 ప్రైవేట్ పాఠశాలలు ఉండగా,7,390 మంది పరీక్షలకు హాజరయ్యారు.వారిలో 7,345 మంది ఉత్తీర్ణులై 99.39 శాతం ఫలితాన్ని నమోదు చేశారు.139 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.210జిల్లా పరిషత్ పాఠశాలలో 5,854 మంది పరీక్షలకు హాజరై 5,672 మంది ఉత్తీర్ణులయ్యారు.మొత్తం పాస్ శాతం 96.89గా నమోదైంది.125 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి. 17 మోడల్ స్కూల్స్‌లో నుంచి 1,274 మంది హాజరై 1,257 మంది ఉత్తీర్ణులయ్యారు.మొత్తం పాస్ శాతం 98.67. 9 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.27 కేజీబీవీ పాఠశాలల నుంచి 1,241 మంది బాలికలు పరీక్షలకు హాజరై 1,222 మంది ఉత్తీర్ణులై 98.47 శాతం సాధించారు. 13 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.15 బీసీ వెల్ఫేర్ పాఠశాలల నుంచి 1,093 మంది పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు.అన్ని 15 పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి.20 ప్రభుత్వ పాఠశాలల నుంచి 823 మంది పరీక్షలకు హాజరై 788 మంది ఉత్తీర్ణులయ్యారు.మొత్తం పాస్ శాతం 95.75గా నమోదైంది. 5 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.11 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ : పాఠశాలల నుంచి 798 మంది హాజరై 796 మంది ఉత్తీర్ణులై 99.75 శాతం సాధించారు. 9 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.8 ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 482 మంది పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు నమోదు చేశారు.అన్ని 8 పాఠశాలలు శతశాతం ఫలితాలు సాధించాయి.2ఆశ్రమపాఠశాలల నుంచి 105 మంది బాలికలు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించారు.3 ఎయిడెడ్ పాఠశాలలు పాఠశాలల నుంచి 289 మంది పరీక్షలకు హాజరై 288 మంది ఉత్తీర్ణులై 99.65 శాతం సాధించారు.6 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 318 మంది పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాలు సాధించారు.

## బుద్ధవనంలో 2570వ బుద్ధ పూర్ణిమ వేడుకలు ఘనంగా ఏర్పాట్లు

### పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మే1న బుద్ధ జయంతి ఉత్సవాలు

### చిల్డ్రన్స్ పార్క్ ప్రారంభం: మంత్రి జూపల్లి హాజరు



**ప్రజాపక్షం/నందికొండ:** వైశాఖ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే బుద్ధ జయంతి ఉత్సవాలకు నాగార్జునసాగర్‌లోని ప్రసిద్ధ బుద్ధవనం అలంకరణలతో కళకళలాడుతోంది.గౌతమ బుద్ధుని జన్మదినంగా భావించే ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని మే 1న జరిగే 2570వ బుద్ధ జయంతి వేడుకలను తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టారు.బుద్ధవనం ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య పర్యవేక్షణలో బుద్ధవనాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఈ వేడుకల్లో భాగంగా బుద్ధవనంలో నూతనంగా నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్‌ను ప్రారంభించనున్నారు.ఇది కుటుంబ సమేతంగా వచ్చే పర్యాటకులకు మరింత ఆకర్షణగా నిలవనుంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారు. వీరితో పాటు టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణి ప్రసాద్, టూరిజం కార్పొరేషన్ ఎండీ గౌతమి,నల్లగొండ జిల్లాకలెక్టర్ చంద్రశేఖర్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.బుద్ధవనం మెంటర్ చెన్నూరు ఆంజనేయ రెడ్డి,నవ నలంద విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ రామ్ నక్షత్ర ప్రసాద్,ప్రొఫసర్ జి.ఎన్. శ్రీనివాస్,నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, మహాబోధి బుద్ధ విహారానికి చెందిన బుద్ధపాల భంతే తదితర ప్రముఖులు హాజరవుతారు.బౌద్ధ భిక్షువులు,పర్యాటకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుద్ధ పూర్ణిమను ఆధ్యాత్మికంగా జరుపుకునేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఫలితాలు చూడకముందే అనంతలోకాలకు

### ట్రాక్టర్ ప్రమాదంలో 10వ తరగతి విద్యార్థి మృతి

### మర్రూర్ గ్రామంలో విషాదం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పదో తరగతి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటన నకిరేకల్ మండ లం మర్రూర్ గ్రామంలో విషాదం నింపింది.పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.మర్రూర్ గ్రామానికి చెందిన మన్నెం జశ్వంత్ (15) ఇటీవల పదో తరగతి పరీక్షలు రాశాడు. బుధవారం ఉదయం ఇంటి వద్ద నిలిపి ఉంచిన ట్రాక్టరును స్టార్ట్ చేసేందుకు ప్రయత్నించాడు.ట్రాక్టర్ గేర్‌లో ఉండటంతో ఒక్కసారిగా ముందుకు దూసుకెళ్లింది.అదుపుతప్పిన జశ్వంత్ వెనుక టైరు కింద పడిపోయి, నాగలికి, టైరుకు మధ్య చిక్కుకుని తీవ్ర రక్తగాయాలయ్యాయి. ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.పదో తరగతి ఫలితాలు రాకముందే కుమారుడు మృతిచెందడంతో తల్లిదండ్రులు సైదులు,మల్లేశ్వరి కన్నీరుమున్నీరుగా విలపించారు.సమాచా రం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెన్షన్ కోసం పడిగాపులు

### వడదెబ్బకు గురవుతున్న పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం మలి వయస్సులోని వారి కోసం తీసుకొచ్చిన వృద్ధాప్య పెన్షన్ పథకం తీసుకునేందుకు పడుతున్న బాధలు వర్ణనాతీతం. మండుటెండలో గంటల తరబడి నిలబడినప్పటికీ వయోభారంతో వారు పడుతున్న బాధలను చూసి ఏ ఒక్కరికి మనసు కరగడం లేదు. గంటల తరబడి క్యూలో నిలబడుతున్నప్పటికీ అయ్యో పాపం అన్న నాథుడే లేకపోవడంతో, భానుడి భగభగతో అల్లాడుతున్నారు. పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, ఒంటరి మహిళలు పడిగాపులు పడుతున్నా ప్రభుత్వ అధికారులకు పట్టింపు లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం ఈనెల 25 నుంచి మే 2వరకు పెన్షన్ పొందాలని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ బ్యాంక్‌లో ఇంకా డబ్బులు పడలేదని పించన్ వచ్చే వారు చెబుతుండడంతో పింఛన్‌ధారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకపక్క భానుడి భగభగలు మరోపక్క వృ ద్ధా ప్యం వెంటాడుతున్న పండుటాకులు ఎండ వేడిమిని తట్టుకోని పెన్షన్ పొం దాలనే సంకల్పంతో గంటల తరబడి పోస్టాఫీస్‌ల వద్ద క్యూలో నిలబడుతున్నారు.

**పెన్షన్ చెల్లింపులకు చర్యలు తీసుకోవాలి- బంటు...**

మిర్యాలగూడ హెడ్ పోస్టాఫీసు వద్ద పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు నుంచి డబ్బులు రాలేదని చెప్పి తిరిగి పంపించడం భావ్యం కాదని, రోజుల తరబడి పోస్టాఫీసుల వద్ద పడిగాపులు కాసిన వృద్ధులు ఎండ వేడిమి తాళలేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పించన్ చెల్లింపులకు అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.






## ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యలపై విద్యా సంస్థల బంద్ పిలుపు నేపథ్యంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల యువజన నాయకులను పోలీసులు ముందస్తుగా బుధవారం ఉదయం అరెస్టు చేశారు. బిఆర్‌ఎస్ యూత్ మండల కార్యదర్శి పెండెం సుందరయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. ప్రజాస్వామ్య హక్కులను అణిచివేయడానికి ప్రభుత్వం ముందస్తు అరెస్టులకు పాల్పడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టైన వారిలో పెండెం శంకర్, పెండెం శ్రీను, కప్ప అంజి, పెండెం విఘ్నేష్, మండవ శివలు ఉన్నారు.

## చల్లటినీరు అందజేత



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న ఉపాధి కూలీలు ఎండను దృష్టిలో పెట్టుకుని పనులు త్వరగా ముగించుకోవాలని సర్పంచ్ బాణోతు అరుణ రమేష్ అన్నారు. బుధవారం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఉదయం ఆరు గంటల వెళ్లి పది గంటల లోపు పనులు ముగించుకోవాలని సూచించారు. అనంతరం కూలీలకు చల్లని మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు జలేందర్, మేట్ వీరునాయక్ పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరాలు

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మారోజు పార్వతమ్మ వెంకటచారి అన్నారు. బుధవారం ఖమ్మంకు చెందిన మాక్స్ విజన్ ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం వైద్యులు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని ఖమ్మంలోని మాక్స్ విజన్ ఆసుపత్రికి వస్తే తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామిరెడ్డి, రామాదేవి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్వర్‌పాషా, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమ ఆకాంక్షలు సాధించడమే లక్ష్యం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉద్యమ ఆకాంక్షలు సాధించడమే లక్ష్యంగా పార్టీ ఆవిర్భవించిందని టిజెఎస్ జిల్లా అధ్యక్షులు రమాశంకర్ అన్నారు. తెలంగాణ జన సమితి (టిజెఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో ఎన్నో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ కుమార్ ముదిరాజ్, బొడ్డు శంకర్, బచ్చలకూరి గోపి, మధు, జగన్ పాల్గొన్నారు.



# బ్రాండెడ్ పేర్లతో మోసం

**నకిలీ కాఫీ సిగిరెట్ల విక్రయ ముఠా గుట్టురట్టు**
**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పట్టణ పోలీసులు**



**ప్రజాపక్షం/కోదాడ:** బ్రాండెడ్ పేర్లతో మోసం చేస్తూ నకిలీ కాఫీ, సిగిరెట్‌లను విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టయింది. కోదాడని కేంద్రంగా చేసుకుని బ్రాండెడ్ పేర్లతో నకిలీ కాఫీ, సిగిరెట్లను అమ్ముతున్న ముగ్గురుని కోదాడ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కోదాడ పట్టణ సిఐ శివవశంకర్ వెల్లడించిన వివరాలు ఇలాఉన్నాయి. హైద్రాబాద్ నుండి నకిలీ బ్రూ కాఫీ ప్యాకెట్లు, నకిలీ గోల్డ్ ప్యాక్ సిగిరెట్లు ఇతర సరుకులను తెచ్చి ముఠా సభ్యులు కోదాడ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ పోలీస్ బృందం కోదాడ పట్టణంలోని వెంకటేశ్వరనగర్ లో అకస్మిక దాడులు నిర్వహించి సుమారు మూడు లక్షల రూపాయల విలువైన సరుకును స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ప్రముఖ బ్రాండ్ల పేరు తో ఈ ముఠా ప్రజలను మోసం చేస్తున్నారని వెల్లడించారు. నకిలీ సరుకులు విక్రయిస్తే కఠిన చ ర్యలు తప్పవని, అనుమానస్పద ఉత్పత్తులపై పోలీసులకు సమాచారం అందించాలని పట్టణ సిఐ పేర్కొన్నారు.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** సేంద్రియ వ్యవసాయంపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ సీనియర్ శాస్త్రవత్తలు డాక్టర్ సుకుమార్, డాక్టర్ శ్రీనివాసరెడ్డిలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల మండలంలోని కల్లూరు గ్రామ రైతువేదికలో ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో మోతాదుకు మించి రసానయ ఎరువులను, యూరియాను మితీమీరిన వాడకం వల్లే నేల సారం తగ్గిపోతుందన్నారు. రైతులు రసాయనక మందులు వాడటం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేసేలా ఆలోచించాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని చేపట్టాలన్నారు. అనంతరం రసాయన మందుల పిచికారిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన వరి వంగడాలు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్, ఎఈవోలు సంధ్య, కల్లూరు ఉప సర్పంచ్, కల్లూరు క్లస్టర్ సంబంధిచిన రైతులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మహిళలు, పిల్లలు తమకు గల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పోలీసు మహిళా బరోసా సెంటర్ సిబ్బంది అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మహిళలు, పిల్లల భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలనపై బుధవారం ఆర్‌టిసి డిపో, డిమార్ట్, మున్సిపల్ ఆఫీసు, సుధాకర్ పివిసి నందు పనిచేసే మహిళలకు అవగాహన కల్పించారు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురైనప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. పోష్ ఆక్ట్ ప్రాముఖ్యత, ఎలా సంప్రదించాలి, మొదలగు విషయాల గురించి వివరించారు. మహిళలపై వేధింపులు జరిగినా, ఎలాంటి అకృత్యాలు జరిగినా వాటిని ఉపేక్షించకుండా పోలీసులకు ఫిర్యాదు




చేయాలని కోరారు. మహిళలు, విద్యార్థులు, పిల్లల భద్రతలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయని గుర్తు చేశారు. పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, ఎవరేది ఇచ్చినా తీసుకోవద్దని చెప్పాలన్నారు. సైబర్ క్రైం, సామాజిక మాధ్యమాల వల్ల కలిగే నష్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పవిత్ర, జ్యోతి, కిరణ్మె, వనజ, శృతి, ప్రమీల పాల్గొన్నారు.

# పోలీసు చేయూత పథకంతో బాధిత కుటుంబాలకు భరోసా




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పోలీసు చేయూత పథకంతో బాధిత కుటుంబాలకు ఆర్థిక బరోసా కలుగుతుందని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో జిల్లా ఆర్మడ్ పోలీస్ విభాగం నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ సైదులు మరణించారు. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడంలో భాగంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు చేయూత పథకం ద్వారా సైదులు కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కును ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. చేయూత పథకం నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బంది ప్రతినెల జీతం నుండి విరాళం అందిచడం అభినందనీయమని కొనియాడారు. దీని ద్వారా బాధిత పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మంజు భార్గవి, డిసిఆర్‌బి డిఎస్‌పి రవి, పోలీసు సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్‌ఐ రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సమ సమాజ నిర్మాణమే ఎఐటియుసి లక్ష్యం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మికులు పోరాడాలని, దోపిడి రహిత సమాజాన్ని నిర్మించడమే ఎఐటియుసి లక్ష్యమని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఘనంగా నిర్వహించాలని ఎఐటియుసి మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎఐటియుసి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికి పని భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మే 1న జరిగే మేడే కార్యక్రమంలో ఎఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు ఎడవల్లి వెంకటేశ్వర్లు, పెద్ద మస్తాన్, ఆనందరావు, నెమిలి వీరయ్య, మాచర్ల రవి, తిరుపయ్య, సతీష్, పిట్టా రామకృష్ణ పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి చెక్కు పంపిణీ




**ప్రజాపక్షం/గరిడేపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకులు, గరిడేపల్లి మండల గారకుంటతండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణోతు నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధి పథకం కింద ఆరు లక్షల రూపాయల చెక్కును ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావా రవి నాగేశ్వరరావు సతీమణి ఆదిలక్ష్మి కి అందజేశారు. బుధవారం మండల పరిధిలోని రేగులగడ్డ తండాలోని నాగేశ్వరావు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ఎన్.సోమయ్య, ఎస్. అనిల్‌కుమార్, పి.శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, రమేష్, బాలసైదిరెడ్డి, సాంబయ్య, ఆర్.శ్రీను, గ్రామ సర్పంచ్ సరోజా నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్‌పై అపోహలు వద్దు

**ప్రజాపక్షం/మోతె :** లిఫ్ట్ ఇరిగేషన్‌పై అపోహలు వద్దని రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కీలుకాని నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి సహకారంతో మండలంలోని బల్లుతండ నుంచి రావిపహాడ్ గ్రామానికి కెనాల్ పనులు ప్రారంభం చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రూ.244కోట్ల నుంచి సుమారు రూ.600కోట్లకు అంచనాలు పెరగనున్నట్లు సూచన ప్రాయంగా తెలిపారు. రైతులు ఎవరు అధైర్య పడవద్దని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసే లక్ష్యంతో నిధులు విడుదల చేయడం కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారని రైతులకు తెలిపారు.

## విద్యాసాగర్ రావు వర్ధంతి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తెలంగాణ రాష్ట్రానికి నీటిపారుదల రంగ నిపుణుడు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దివంగత రామరాజు విద్యాసాగర్ రావు వర్ధంతి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, నరసింగ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మోరపాక సత్యం, సిగ నజీర్ గౌడ్, కమటం స్వర్ణలత, వల్లాల కాజా, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన జెడ్పీ విద్యార్థులు



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పది ఫలితాల్లో ప్రతిభ చాటారు. సంగి యశశ్రీ 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించి జిల్లాలోనే రెండవ స్థానంలో నిలిచి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా విద్యార్థిని సంగి యశశ్రీని పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



ప్రజాపక్షం/అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం వద్ద గల సబ్ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు చేయాలని బుధవారం తానంచర్ల సిరంచ 365 జాతీయ రహదారిపై రైతులు ధర్నా నిర్వహించారు. మండల తహశీల్దార్ బి. శ్రీకాంత్, ఎస్ఐ ఈట సైదులు రాస్తారోకో వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీలను కొనుగోలు కేంద్రం వద్దకు పంపిస్తామని ఎటువంటి ఇబ్బందులు కలిగిన తమకు తెలియజేయాలన్నారు. రైతులు ఏ ఒక్కరు అధైర్యపడవద్దన్నారు. కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రైతులు మాట్లాడుతూ కొనుగోలు చేయకపోవడంతో తాము తీసుకొచ్చిన ధాన్యం అకాల వర్షం పడి ఇబ్బందులు ఎదుర్కొంటామని వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలన్నారు. రైతులు పాల్గొన్నారు.

## యోగానంద లక్ష్మి నృసింహ స్వామి జయంతోత్సవాలు

ప్రజాపక్షం/అర్వపల్లి : మండల కేంద్రంలోని శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు జయంతోత్సవములు ఘనంగా జరుగును న్నాయని ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మొదటి రోజు కలశస్థాపన, హోమము, నిర్వహించినట్లు తెలిపారు. గురువారం నృసింహ జయంతి సందర్భంగా అష్టోత్తర శతఘటభిషేకము, నృసింహ స్వామి విశేష హోమము, స్వాతి నక్షత్ర శుక్రవారం రోజున పౌర్ణమి సందర్భంగా స్వామి వారి కళ్యాణం పూర్ణాహుతి కార్యక్రమం వైఖానస ఆగమొక్తంగా నిర్వహించబడుతాయని వివరించారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు అర్వపల్లి రాంబాబు చార్యులు, పవనాచార్యులు, ఏఈఓ శ్రీనివాస్ యాదగిరి ఉన్నారు.

## ఐకెపి సెంటర్‌ను సందర్శన

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు పింగిలి విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షానికి కల్లాలోని వడ్లు తడిసి ముద్దైన నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకొని రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి వివాకర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## మే 2ననల్లగొండలో న్యాక్‌లో మెగా జాబ్ మేళా

**80 కంపెనీల్లో 4 వేల ఉద్యోగ ఖాళీలు**



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ప్రజాపాలప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 2న నల్లగొండ జిల్లా కేంద్రంలోని న్యాక్ కేంద్రంలో ఉమ్మడి జిల్లా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 80 కంపెనీలలో 4,000 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని, ఇతర ఫ్యాక్టరీల్లో ఖాళీలు ఉంటే వెంటనే సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.అర్హతలు: ఇంటర్ నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువత రంగాలు: మాన్యుఫాక్చరింగ్,బ్యాంకింగ్, డిజిటల్ మీడియా,ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఐటీ, బిజినెస్ సర్వీసులు, కస్టమర్ సర్వీసులు, లాజిస్టిక్, హాస్పిటాలిటీ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్‌పి రమేష్,జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్,జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, పరిశ్రమల జీఎం సతీష్,జిల్లా ఉపాధి కల్పనాధికారి పద్మ,ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మహిళా మెడలో నుంచి బంగారు ఆభరణాలు చోరీ చేసిన సంఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. బుధవారం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రెడ్డికాలనీలోగల సాంప్రదాయ హోటల్ సమీపంలో ఈనెల 27న రోడ్డుపై ఇద్దరు మహిళలు నడుచుకుంటూ వెళ్తుండగా నిందితుడు వెనుక నుంచి వెళ్లి మహిళ మెడలో ఉన్న పుస్తెలతాడు, పగడాల బంగారపు చైన్‌ను లాక్కొని పారిపోయాడు. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వన్‌టౌన్ సీఐ నాగభూషణరావు రెండు టీంలను ఏర్పాటు చేసి పట్టణంలో సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. నిందితుడు మేళ్లచెరువు మండలం రేవూరి గ్రామానికి చెందిన నిందితుడు జాజం గోపిచంద్‌గా గుర్తించారు. గోపిచంద్ మూడు సంవత్సరాల క్రితం మిర్యాలగూడ పట్టణానికి వచ్చి కూలీ పనులు చేసుకుంటూ కొంతకాలంగా బాపూజీనగర్‌లో ఒక వాటర్ ప్లాంట్‌లో వాటర్ ఆటో నడుపుతూ చెడు అలవాట్లకు బానిసగా మారాడని, అదేవిధంగా ఒక కారును అద్దెకు తీసుకోని నడుపుతూ కారు యాక్సిడెంట్ చేశాడన్నారు. కారు మరమ్మతులు చేసేందుకు సుమారు రూ.2లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిసి ఎలాగైనా దొంగతనం చేయాలని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు కోసం చైన్ స్నాచింగ్ చేయాలని నిర్ణయించుకోని దొంగతనానికి పాల్పడినట్లు నిందితుడు పోలీసులకు వివరించారు. నిందితుడి నుంచి ఒక బంగారు పుస్తెలతాడు, పగడాల బంగారపు చైన్, ఒక పల్సర్ బైక్, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోని నిందితుడిని కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సీఐ నాగభూషణరావు, ఎస్ఐ సైదిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వంద సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, దీంతో 8గంటల పనిదినం, కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూనే వారి బాటలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తుందన్నారు. మేడును మిర్యాలగూడ పట్టణంలో కనివిని ఎరుగని రీతిలో జరపాలని ఆయన కోరారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, మల్లేష్, గౌతంరెడ్డి, రామచంద్ర, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టీఏసీఈ చికిత్సతో లివర్ క్యాన్సర్ రోగికి పునర్జన్మ




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంబోలైజేషన్ (టీఏసీఈ) చికిత్స ద్వారా విజయవంతంగా చికిత్స అందించినట్లు కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రోహిత్ రెడ్డి ఎల్. తెలిపారు.బుధవారం నల్లగొండ పట్టణంలోని శాలిని రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.హెపటోసెల్యులార్ కార్సినోమా అనే లివర్ క్యాన్సర్ వేగంగా ప్రగతిచెందే ప్రమాదకర వ్యాధని, సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్,హెపటైటిస్,ఫ్యాటీ లివర్,మద్యం సేవనం,సిరోసిస్ ఉన్నవారిలో వస్తుందని వివరించారు.ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవని, బరువు తగ్గడం,ఆకలి తగ్గడం,అలసట,కడుపు నొప్పి,వాపు,కామెర్లు కనిపించేసరికి వ్యాధి ముదిరిపోతుందని చెప్పారు. హై రిస్క్ వ్యక్తులు క్రమం తప్పకుండా స్క్రీనింగ్,ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయించుకుంటే తొలిదశలోనే గుర్తించవచ్చని సూచించారు.ఈ సమావేశంలో అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర,ఏ.వాస్ కిరణ్ రెడ్డి,అక్రమ్,హరీష్ పాల్గొన్నారు.




## మే 3న నల్లగొండలో తెలంగాణ ప్రోమో రన్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సొసైటీ ఫర్ తెలంగాణ రన్ ఆధ్వర్యంలో మే 3న నల్లగొండలో ప్రోమో రన్ నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్గారి శ్రీనివాస్ తెలిపారు.ఎన్‌జి కళాశాల వద్ద ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఈ రన్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. బుధవారం సొసైటీ ఈసీ సభ్యుడు రాఘవ్, నల్గొండ జిల్లా వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బండారు ప్రసాద్, డాక్టర్ పుల్లారావులతో కలిసి కలెక్టర్‌ను ఛాంబర్‌లో కలిసి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో తెలంగాణ రన్ పేరిట 2కే, 5కే రన్‌లు నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ తెలిపారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచడం, తెలంగాణ స్ఫూర్తిని నింపడమే రన్ లక్ష్యమన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల పరిధిలోని కొల్ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు వేదిక పక్కన 25 ఎకరాలలో 200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంఎల్‌ఏ బాలునాయక్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పది ఫలితాలలో టాపర్‌గా నిలిచిన సహస్ర



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; బుధవారం వెలువడిన పది ఫలితాలలో మండల కేంద్రంలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలకు చెందిన గొల్లూరు సహస్ర 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి మండల కేంద్రంలో టాపర్‌గా నిలిచింది. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198 మంది విద్యార్థులకు గాను 196 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు తెలిపారు. పి. అజయ్ 565 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడని పేర్కొన్నారు. 20 మంది విద్యార్థులు 500పైన మార్కులు సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రైవేట్ టీచర్లపై అడ్మిషన్ టార్గెట్ల వేధింపులు ఆపాలి: ఏఐఎస్ఎఫ్

ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని వివిధ ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు టీచర్లపై అడ్మిషన్ల టార్గెట్ల వేధింపులను తక్షణమే ఆపాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గోసాని ఉదయ్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానికంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనకు బదులుగా అడ్మిషన్లు తెచ్చే పనిలోకి నెట్టడంపై తీవ్రంగా మండిపడ్డారు.టీచర్లకు అడ్మిషన్ టార్గెట్లు విధించి,అవి పూర్తి చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని,జీతాలు తగ్గిస్తామని యాజమాన్యాలు బెదిరిస్తున్నాయని ఆరోపించారు.ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమేనని, వారిపై ఇలాంటి వాణిజ్య ఒత్తిళ్లు తెచ్చి బోధనేతర పనులపై దృష్టి మళ్లించడం విద్యా వ్యవస్థను దెబ్బతీస్తుందని అన్నారు.ఉపాధ్యాయులపై ఇలాంటి ఒత్తిళ్లు కొనసాగితే విద్యా నాణ్యత మరింత దిగజారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మేళ్లచెరువు జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మేళ్లచెర్వు జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆనంద్ దివ్య, సారంగి మేఘన, పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. జడ్పి ఉన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులకు గానూ 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞుపైన అధ్యాపకుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.

## పది విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మండల ప్రభుత్వ పాఠశాలల 2025/26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాలు విశేషంగా నమోదయ్యాయని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. మండల వ్యాప్తంగా 502 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 488 మంది ఉత్తీర్ణత సాధించి 97.21 శాతంగా ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. గుడిబండ, తొగర్రాయి,. యర్రారం, కూచిపూడి, కాపుగల్లు, చిమిర్యాల, బాలాజీనగర్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నలిచాయి. నల్లబండగూడెం హైస్కూల్ చెందిన పి సంతోష్ 572 మార్కులు సాధించగా, కోదాడ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బలుసుపాటి హరి 572 మార్కులతో ప్రతిభ చూపాడు. దీంతో మండల విద్యాధికారి సలీంషరీఫ్ సంతోష వ్యక్తం చేశారు.

## క్రిష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు 34 మంది పరీక్షలకు హాజరుకాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. అప్పం సహస్ర 567/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, రింషా సదాఫ్ 565/600 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఎస్.ప్రణతి 560/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరై 35 మందిలో 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జె.మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్, మల్లేష్, అలీమ్, సత్తయ్య ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## పది ఫలితాలలో నాగార్జున విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/నూతనకల్ :** పది ఫలితాలలో నాగార్జున విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగురవేసి నియోజక వర్గ స్థాయి ర్యాంకులు పంట పండించారు. నోముల శ్రీనిత 573, రంగు మహాలక్ష్మి 568 మార్కులు సాధించి టాపర్లుగా నిలువగా మరో 22 మంది విద్యార్థులు 500లకుపై చిలుకు మార్కులను సాధించారు. ఈ సందర్భంగా యాజమాన్యం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కాగా ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, మొగుళ్ల వెంకట నారాయణ, బిక్కి రామన్న, మొహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ల మధుసూదన్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, హేమలత, సునీత, యాస్మిన్, స్వప్న, పావని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం...





**ప్రజాపక్షం/డిండి;** పదవ తరగతి ఫలితాల్లో నల్గొండ జిల్లా గుండ్లపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2025/26 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పది వార్షిక పరీక్షలకు మండల పరిధిలోని 11 పాఠశాలల నుండి 375 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరకాగా బుధవారం విడుదలైన ఫలితాల్లో 355 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండల పరిధిలో 94.67శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి కె. భగవంత్ 564 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా 563 మార్కులతో గురుకుల విద్యార్థిని దివ్యతేజ ద్వితియ స్థానంలో నిలిచారు. 555 మార్కులతో జెడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి విద్యార్థి ప్రభాస్, గురుకుల విద్యార్థిని నవ్యలు తృతీయ స్థానంలో నిలిచారు. మండలంలో 3 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు వారి సాధన కోసం కృషి చేసిన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ పక్షాన ఎంఇఒ నర్సింహా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో న్యూస్ పాఠశాల ఘన విజయం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని న్యూస్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు.ఈ వివరాలను పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి వెల్లడించారు.విద్యార్థి ఎస్.వర్షిత్ రెడ్డి 589 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎన్. లోకేష్ 583, ఏ. దీపిక 582, కే. సుశాంత్ 579, ఆర్. జనారెడ్డి,ఎస్.సాయి తేజస్విని 578 మార్కులు సాధించారు. మరికొందరు విద్యార్థులు 576, 574, 573, 571 మార్కులు సాధించారు.మొత్తం 89 మంది విద్యార్థులకుగాను 63 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం,పాఠశాల 100 ఉత్తీర్ణత సాధించడం విశేషం. విద్యార్థుల కృషి,ఉపాధ్యాయుల నిబద్ధత,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంత రెడ్డి,అడ్మినిస్ట్రేటర్ గంట్ల పద్మ,ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమల్ రెడ్డి,అలుగుబెల్లి స్పందన,ఫాతిమా, శైలజ, పర్వత్ రెడ్డి,నగేష్,జగన్ రెడ్డి, లక్ష్మణ్,భీష్మ చారి, కార్తీక్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసినపదవ తరగతి ఫలితాలలో హుజూర్‌నగర్ గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు విద్యా సంస్థల చైర్మన్ తుమ్మాలూర్ద్ మారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాజేశ్వరి 600మార్కులకు గానూ 584 మార్కులు సాధించి నియోజకవర్గ టాఫర్‌గా నిలిచిందని అన్నారు. అదే విధంగా నేహరెడ్డి 578, సిద్దిక 578, లోకేష్ 576, సాయి ద్విజ 576, అక్షయ 575, సాత్విక 575, వీర నర్సింహరావు 575, శ్రీకర్ 575 మార్కులు, సనాసిద్దిక 574. యామిని 571, నవ్యశ్రీ 570, షఫియా 570 మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు 148 మంది పరీక్షలు రాయ గా 148 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## పాపయ్య భౌతిక కాయానికి నివాళులు

**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము:** నేరేడుగొమ్ము మండల పరిధిలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన నేతాళ్ళ పాపయ్య పిడుగుపాటు గురై మరణించిన విషయం తెలుసుకొని బుధవారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పాపయ్య భౌతిక కాయానికి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. ఎంఎల్‌ఏ వెంట మాజీ జెట్పిటిసి అరుణసురేష్‌గౌడ్, కాచరాజుపల్లి సర్పంచ్ బాబురామ్, నాయకులు నారాయణ, వెంకటయ్య, గ్రామ నాయకులు ఉన్నారు.





## కోశాధికారిగా ఇంద్రసేనారెడ్డి ఎన్నిక

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాజ బహదూర్ వెంకట రామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ 2026/29 నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నూతనంగా కోశాధికారిగా ఎన్నికైన పాదూరి ఇంద్రసేనారెడ్డిని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి రెడ్డి బీద విద్యార్థులు, బీద రైతులకు విద్య, వైద్య రంగాల్లో అండగా నిలుస్తామని తెలిపారు.సంస్థ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని పేర్కొ న్నారు. కార్యవర్గ సభ్యుల సహకారంతో సంస్థ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ముఖ్యం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని భావిస్తూ ఉపాధ్యాయులు జనగణన శిక్షణలో భాగంగా ప్లాస్టిక్ కప్‌లో కాకండా స్టీల్ గ్లాస్‌లో టీ తాగి పర్యావరణ పరిరక్షణపై తమకున్న మమకారాన్ని చాటుకున్నారు. బుధవారం పట్టణంలోని గాంధీపార్క్ పాఠశాలలో పేపర్ టీ కప్‌లను వాడబోమని సున్నితంగా తిరస్కరించారు. తమ వెంట తెచ్చుకున్న స్టీల్ గ్లాస్‌లలో తాగుతూ అందరికి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జొన్నలగడ్డ ఇందిరా, దండా ఉమారాణి, మచ్చ రఘు, రజియాబేగం, కస్తూరి రవీందర్, ధీరావత్ శైలజ, ధీరావత్ లక్ష్మీ బాయి, పార్వతి తదితరులు ఉన్నారు.

## ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయాలను సాదిద్దాం




**ప్రజాపక్షం/కోదాడ:** మునగాల పరగాణ ప్రజల ముద్దుబిడ్డ ఆ ప్రాంత ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకుడు ముదిరెడ్డి ఆదిరెడ్డి ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి యువతకు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో ముదిరెడ్డి ఆదిరెడ్డి 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముల్కలపల్లి రాములు, పల్లె వెంకటరెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వట్టెపు సైదులు, ఎం.ముత్యాలు, రాపోలు సూర్యనారాయణ, హుస్సేన్, జాని, పాపాచారి, జంగపల్లి శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాలికలు ఫోన్లకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కిశోర బాలికలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సీడీపీవో రేఖల మమత అన్నారు. బుధవారం మహిళా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్‌లో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. పిల్లలు ఫోన్ ఎక్కువగా వాడుతున్నారని, ఫోన్ లేకపోతే జీవితమే లేదన్నట్లుగా తయారవుతున్నారని, తల్లిదండ్రులు బాలికలకు ఫోన్లకు ఇవ్వకూడదన్నారు. ఫోన్‌లోని యాప్స్ వల్ల నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ఎవరైనా బాలికలను లైంగికంగా వేధిస్తే చర్యలు తప్పవన్నారు. సూపర్‌వైజర్ నజీమా, కవిత, అంగన్‌వాడి టీచ ర్లు, కిశోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ర్యాంకుల్లో సత్తా చాటిన గౌతమి హై స్కూల్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రభుత్వం నిన్న ప్రకటించిన 2025/2026 పదవ తరగతి వార్షిక ఫలితాలలో పోచంపల్లి పట్టణ కేంద్రంలోని గౌతమి హై స్కూల్ విద్యార్థులు ప్రతి సం.ము మాదిరిగానే ర్యాంకుల్లో సత్తా చాటారు. 600 మార్కులకు గాను సిరిమల్లె జశ్వంత్ 580 సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. రావుల చరణి 578, బండారు పూజిత 574, డెంకల లక్ష్మీ ప్రసన్న 566 అత్యుత్తమ మార్కులు సాధించారు. పాఠశాల నుండి పదవ తరగతికి హాజరైన మొత్తం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు రావుల జంగయ్య యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# 99శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలోని అమ్మనబోలు, చాడ, ఇక్కుర్తి, మోట కొండూర్, మాటూర్, ముత్తిరెడ్డి గూడెం, ఎంజెపి మోటకొండూర్ విశ్వశాంతి తదితర ఉన్నత పాఠశాలలోని 213 విద్యార్థులు పదవ తరగతి పరిక్ష రాయగా అందులో 211 మంది విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాదించినట్లు ఎంఈఓ కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి తెలిపారు.

# మోటకొండూర్ ఆణిముత్యాలు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలో ఎస్సెస్సీ మార్చ్ 2026లో వెలువడిన ఫలితాలలో మోటకొండూరు మండలం 211/213 ఉత్తీర్ణత 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోటకొండూరు, చాడ, అమ్మనబోలు, మాటూర్, విశ్వశాంతి పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాదించగా, జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల 77/78 తొంబై తొమ్మిది శాతం, ముత్తిరెడ్డిగూడెం 18/19 95% ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ విభాగంలో మండల ప్రథమ పుల్లె రాకేష్ 566/600, జిల్లా పరిషత్ మోటకొండూర్ గురుకుల విభాగంలో ప్రథమ శ్రేణిలో దీప సాహితి రెడ్డి 584/600 సాదించి నట్లు రఘురామ్ రెడ్డి తెలిపారు.

# రామన్నపేట బాలికల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలో పదవ తరగతి ఉత్తీర్ణత శాతంలో బాలికలు మొదటి స్థానంలో ఉండగా బాలురు ద్వితీయ స్థానంలో ఉన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న గరల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల మండలంలో మొదటి స్థానంలో నిలవడం అభినందనీయ విషయమని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. మొదటి స్థానంలో బోడ సాత్విక 553 మార్కులు బండ ఉమామహేశ్వరి 543 మార్కులు, భూతం రాధికకు 539మార్కులు సాధించినారు. పదవ తరగతిలో ఏడుగురుపైన విద్యార్థు లు 500 మార్కులు సాధించినారు.ఇంచార్జ్ హెడ్మాస్టర్ సృజనకుమారి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# గురుకులాల ఫలితాలు భేష్!

**ప్రజాపక్షం/నకిరేకల్ :**మండలంలో పదో తరగతి ఫలితాల్లో గురుకుల పాఠశాలలు సత్తా చాటాయి. మొత్తం 22 పాఠశాలల నుంచి 885 మంది పరీక్షలు రాయగా,867 మంది ఉత్తీర్ణులై 97.97 శాతం ఫలితాలు నమోదయ్యాయి.8ప్రభుత్వ పాఠశాలల్లో 95.42 శాతం,11 ప్రైవేటు పాఠశాలల్లో 99.25 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అయితే 3 గురుకుల పాఠశాలలు 99.44 శాతం ఫలితాలతో ప్రైవేటును సైతం అధిగమించాయి.క్రమశిక్షణ, నాణ్యమైన బోధనతో గురుకులాలు మరోసారి ప్రత్యేకత చాటుకున్నాయి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** పదవ తరగతి ఫలితాలలో భువనగిరి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు భువనగిరి మండల విద్యాధికారి పి.నాగవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మండల వనరుల కేంద్రంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి మండలంలో 17 పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షాలకు మొత్తం 535 మంది పాల్గొనగా 505 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో జెడ్పిహెచ్ఎస్ అనాజిపురం పాఠశాలకు చెందిన తోటకూర రమాదేవి 552 మార్కులు సాధించి భువనగిరి మండలంలో మొదటి స్థానం సాధించగా జిహెచ్ఎస్ గంజ్ పాఠశాలకు చెందిన సుబ్బారు రాణి 551 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలవగా జెడ్పిహెచ్ఎస్ బొల్లేపల్లి పాఠశాల నుండి యం సింధు 547 మార్కులు సాధించి మూడవ స్థానం సాధించడం జరిగింది. అదేవిదంగా మండలం లో 100 శాతం ఉతీర్ణత సాధించిన ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలైన కూనూర్, చందుపట్ల హనుమాపూర్, బొల్లేపల్లి, తుక్కాపూర్, బండసోమారం, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిపిహెచ్ఎస్ అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.రంగ రాజన్, జిపిఎస్ గంజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకట రమణ రావు, కార్యాలయ సిబ్బంది బొల్లేపల్లి స్వామి, మంగ పాండరి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** బుధవారం వెలువడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటారు. తుర్కపల్లి మండలంలోని మారూమూల గ్రామమైన మంచిరోని మామిల్లు గ్రామనికిచెందిన తాటికొండ వైష్ణవి తన చదువులో ఉన్నత ప్రతిభ కనబరిచి కష్టపడి చదివి మండలంలో(564)మార్కులతో మొదటిస్థానాన్ని సంపాదించడంతో ఇటు మండలంతోపాటు,అటు మంచిరోనిమామిల్లు గ్రామంలో ఆమె తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేసి,రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ పాఠశాలకు చెందిన నాజియా సుల్తానా(555)మార్కులతో రెండవ స్థానం,జి, మణికంఠ(547)మార్కులతో మూడవ స్థానంలో నిలిచి తమ ప్రతిభను కనబరిచారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# 9వ వార్షికోత్సవంలో రామన్నపేట మండల సుశ్రుత గ్రామీణ వైద్యులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘము జిల్లా 9వ వార్షికోత్సవ మహాసభ భువనగిరి పట్టణ కేంద్రంలోని మద్ది నర్సింహారెడ్డి గార్డెన్లో నిర్వహించిన కార్యక్రమంలో రామన్నపేట సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ మహాసభలో రాష్ట్ర మరియు జిల్లా నాయకులు ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులకు పారామెడికల్ సర్టిఫికెట్స్ 420 జీవో ద్వారా న్యాయం జరగాలని ట్రైనింగ్ చేసిన ఆర్ఎంపీ పి.ఎం.పి లకు సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ఎంపి పిఎంపి డాక్టర్లు ఊరికి దేవుళ్ళు అని మీయొక్క సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి మీ గురించి మాట్లాడుతానని మీకు న్యాయం జరిగే విధంగా చూస్తా అంటూ.. గ్రామీణ వైద్యులు అంటే ఊరికే దేవుళ్ళు ప్రథమ చికిత్స చేయ కుంటే ఎన్నో బాధలు ఉంటాయి. అనంతరం రామన్నపేట మండల అధ్యక్షులు ఉయ్యాల కృష్ణమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.వి.సుధాకర్ రాజు, జిల్లా ఈసి మెంబర్ భాస్కర్‌ను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర జిల్లా నాయకుల చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, రామేశ్వర్, మధు, రాయ్, అంజయ్య, కృష్ణమాచారి, గోవర్ధన్, నాగేశ్వర్, రమేష్, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై నందిపాడు వద్ద బుధవారం సాయంత్రం కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరకొరు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం పట్టణంలోని బైపాస్ రోడ్డు గుండా గూడూరు హైవే నుంచి వేగంగా వస్తున్న కారు నడుపున్న వ్యక్తి నందిపాడు గ్రామ సమీపంలోని స్పీడ్ బ్రేకర్లను చూసుకోకపోవడంతో కారు అదుపుతప్పి అటుగా ద్విచక్రవాహనంపై వెళ్తున మైసమ్మకుంటకు చెందిన మెగావత్ భాస్కర్‌ను ఢీకొట్టింది. పక్కనే ఉన్న మరో ద్విచక్ర వాహనంపై కూర్చొన్న కూరియా తండాకు చెందిన ధనావత్ మంగ్తా(55)ను కారు ఢీకొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. గాయమైన భాస్కర్‌ను వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. కాగా రోడ్డు ప్రమాదానికి పక్కనే ఉన్న వైన్ షాపులో కారణమంటూ స్థానికులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై నాలుగు కిలోమీటర్ల మేరా వాహనాలు నిలిచిపోయాయి. తక్షణమే వైన్ షాను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేశారు.



# శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రతిభ

**ప్రజాపక్షం/ఆలేరు :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ తెలిపారు. పాఠశాల నుండి 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 556 మార్కులతో లోచారపు సంజన మొదటి స్థానంలో, 554 మార్కులతో చింతకింది సాయిలహరి రెండో స్థానంలో అలాగే 546 మార్కులతో ముస్కె బాలశ్రీదేవి మూడో స్థానంలో నిలిచి 15 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని, 12 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా, 5 గురు 400 పైగా సాధించారని చెప్పారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రధానాచార్య బండిరాజుల శంకర్ మరియు ఆచార్యులు అభినందించారు.

# 98.6 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** పదవ తరగతి వార్షిక ఫలితాలలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 98.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా మొత్తం 306 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 302 మంది విద్యార్థులు బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఏడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి. వాటిలో జడ్‌పిహెచ్ఎస్ అనాజీపురం, భక్తళాపురం, చీదెళ్ల, గాజులమల్కాపురం, పెన్‌పహాడ్, కెజిబివి పెన్‌పహాడ్, బిసి గురుకుల పాఠశాల (సింగిరెడ్డిపాలెం) ఉన్నాయి. బిసి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు జె.సింధు, డి. వర్షిత 571 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో జడ్‌పిహెచ్ఎస్ పెన్‌పహాడ్ విద్యార్థిని కె. అఖిల 524 మార్కులతో ప్రతిభ చాటారు.

# 223 మందిలో 112 మందికి 550కి పైగా మార్కులు







**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ఎంవిఆర్ విద్యా సంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. పాఠశాల విద్యార్థి శ్రీపాద సాయి హర్ష 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు.తనుశ్ రెడ్డి 581 మార్కులతో ద్వితీయ స్థానం, శ్రావణి 578 మార్కులతో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు.ఈ ఏడాది పాఠశాల నుంచి మొత్తం 223 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణులై వంద ఫలితాలు సాధించారు.అందులో 112 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించడం విశేషం. దాదాపు 50 మంది విద్యార్థులు డిస్టింక్షన్ మార్కులతో ఉత్తీర్ణులవ్వడం పాఠశాల ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచింది.

# శ్రీ స్రవంతి విద్యానికేతన్ ప్రతిభ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పదో తరగతి ఫలితాల్లో శ్రీ స్రవంతి విద్యా నికేతన్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ వారణాసి రజినీకాంత్ తెలిపారు.వి.సాయి చందన 567 మార్కులతో ప్రథమ స్థానంలో,బి.చైత్ర శ్రీ 560 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. పి.శివరాం 557,ఏ.సాత్విక 552,ఈ.ఉషాశ్రీ 550 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.మొత్తం 27 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారని ఆయన పేర్కొన్నారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.






## ఎంజేపీ పాఠశాలకు రికార్డు ఫలితాలు

**ప్రజాపక్షం/నందికొండ:**10వ తరగతి ఫలితాల్లో నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ నివాస పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.పరీక్షలకు హాజరైన 130 మంది విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 107 మంది 500కి పైగా మార్కులు సాధించారు. టి. హనోక్ 567 మార్కులతో ప్రథమ స్థానం,మామిడి జశ్వంత్ 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.సెక్రటరీ సైదులు మార్గదర్శకత్వం, ఆర్సీఓ స్వప్న ప్రోత్సాహం,ఉపాధ్యాయులు,తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.టాపర్లను,ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు.

## 10వ ఫలితాల్లో ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రభంజనం





**ప్రజాపక్షం/నల్గొండ టౌన్:** 10వ తరగతి ఫలితాల్లో నల్లగొండ ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణత సాధించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ ఇన్‌చార్జ్ దోనాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్ విద్యార్థి ప్రణీత్ 573, చర్విత,తేజస్విని 570,మన్విత 562 మా ర్కులు సాధించారు.మొత్తం 550కి పైగా 11 మంది, 500కి పైగా 48 మంది విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఏ. సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి,సీజెడ్ఐ మనోజ్,ప్రిన్సిపల్ రూప, డీన్ డీఎన్ఆర్,ఉపాధ్యాయులు అభినందించారు.

## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/రామన్నపేట** : ప్రజాగాయని ఉద్దీపన ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క బుధవారం రామన్నపేటలో జరిగిన మూడు వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. రామన్నపేట పట్టణానికి చెందిన బైరబోయిన లక్ష్మ ణ్ కుమార్తె వివాహానికి, సిరిపురం గ్రామానికి చెందిన పున్న వేణు కుమార్తె వివాహానికి, రామన్న పేట మండల కేంద్రానికి చెందిన మేకల పాపయ్య కుమార్తె వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.



# పది ఫలితాల్లో ఆదిత్య విద్యార్థుల విజయ దుందుబి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని చైతన్యనగర్‌లో గల ఆదిత్య పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించినట్లు కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి బుధవారం తెలిపారు. షేక్.షాజియాముబీనా 585, అమిరెడ్డి గీతికారెడ్డి 580, చల్లమల్ల కీర్తన 579, వనం అవని 575, షేక్ హఫ్సా 571, శ్రీపాద ఉజ్వల 570, కె.సాత్విక 568, బి.తులసీ 568 మార్కులు సాధించగా మొత్తం 76 మంది విద్యార్థులోల 560కు పైగా సాధించిన వారు 12 మంది, 550కిపైగా సాధించిన వారు 20 మంది, 500కు పైగా సాధించిన వారు 60మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులకు ఆయన స్వీట్లు తినిపించి అభినందించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఫలితాల్లో సెయింట్ జాన్స్ స్కూల్ ప్రభంజనం...**

విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని చైతన్యనగర్‌లోగల సెయింట్ జాన్స్ విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీషలు బుధవారం తెలిపారు. పి.లావణ్య 581, ఎస్.సంజన 580, కోమలి మైత్రి 574, ఫసిహా 568, వెంకటసాయిచరణ్ 568, యోగేశ్వర్ రెడ్డి 567, తరుణ్‌కుమార్ 565, అభిలాష్‌రెడ్డి 565, వైష్ణవి 564, వర్షిత 562, లిఖిత్ 560, కార్తీక్ 560, నస్రీన్ 558, వీరప్రసాద్ 556, స్వర్ణతేజ 556, అభయ్ 556, లోహిత 555, అంజలి 554, చరణ్‌తేజ్ 550, సాయినేహశ్రీ 548 మార్కులు సాధించినట్లు తెలిపారు. 550కి మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు 18, 500కు పైగా మార్కులు సాధించిన వారు ఐదుగురు కాగా వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



**పరీక్షా ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రతిభ**

వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల డైరెక్టర్ చీదళ్ల వెంకట్, ఛైర్మన్ జి.హరినారాయణలు బుధవారం తెలిపారు. డి.శౌర్యశ్రీ 586, డి.వైష్ణవి 582, సిరిచందన 582, సాయివర్షిత్‌రెడ్డి 581, పూర్ణిమ 580, సృజన 579, ప్రత్యూష 578, ఉజ్వల్‌సాయి 575, శ్రేష్టారెడ్డి 575, ముతహార్ షరీఫ్ 575, భవిత 573, దేవిక 573, దీప్తి 573, తేజస్వి 572, మణిచందన 570, లాస్య 570, కె.లక్ష్మి 570 మార్కులు సాధించగా మొత్తం 17 మంది విద్యార్థులు 570కు పైగా మార్కులు సాధించగా 550 మార్కులకు పైగా 50 మంది, 500మార్కులకు పైగా 90 మంది విద్యార్థులు మార్కులు సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో గాంధీజీ పాఠశాల విద్యార్థుల సత్తా








**ప్రజాపక్షం/నాంపల్లి:** బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో నాంపల్లి గాంధీజీ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.కర్నాటి భువన, వల్లపు శ్రీజ 567 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు.మారపాకుల జశ్విత 562 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. 51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 51 మంది ఉత్తీర్ణులై 100శాతం ఫలితాలు సాధించారు.మండలంలోని ఇతర పాఠశాలల ఫలితాలు: జడ్పీహెచ్ఎస్ నాంపల్లి 93కి 79 మంది పాస్ 85,పెద్దాపురం ఆదర్శ పాఠశాల 97కి 95 మంది పాస్ 98, జడ్పీహెచ్ఎస్ పసునూరు 45కి 43 మంది పాస్ 96, కేజీబీవీ 45కి 44 మంది పాస్,జడ్పీహెచ్ఎస్ ముష్టిపల్లి 20కి 20 మంది పాస్ అయ్యారు.

## ఎస్ఐ సైదులు సేవలు పోలీస్ శాఖకు ఆదర్శనీయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా పోలీస్ శాఖలో 36 సంవత్సరాలు నిబద్ధతతో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ సైదులును ఎస్పి శరత్ చంద్ర పవార్ బుధవారం తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్ఐ సైదులు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించారని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఎలాంటి సమస్య వచ్చినా పోలీస్ శాఖ పూర్తి సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.



## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు పదిశాతం పీఆర్సీ, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, ఆర్టీసీ సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ వంటి అంశాల పరిష్కారానికి అంగీకరించినందుకు గాను మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, మాజీ మండల అధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కల్లూరి శివపాల్గొన్నారు.

## జడ్పీహైస్కూల్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పది ఫలితాల్లో పట్టణంలోని జడ్పీహైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఎంఈవో ధర్మానాయక్ తెలిపారు. పానుగోతు నైతిక్‌సాయి 566, ధనావత్ రాజశేఖర్‌నాయక్ 560, పాతులోతు దేవేందర్‌రాథోడ్ 555, అజ్మీరా నిఖిల్ 520, మార్సనం సంజయ్ కుమార్ 509, నాయకపు హేమంత్‌కుమార్ 506, రమావత్ జయంతి 504 మార్కులు సాధించినట్లు తెలిపారు. మార్కులు సాదించిన విద్యార్థులను ఉపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపేందర్, ముంతాజ్‌బేగం, తావురియా, సంతోష్, అనిత, జ్యోతి, ధనలక్ష్మి తదితరులు అభినందించారు.

**జప్తివీరప్పగూడెం విద్యార్థికి మండల ర్యాంకు...**

మండలంలోని జప్తివీరప్పగూడెం జడ్పీహైస్కూల్‌లో ధనావత్ జ్యోష్ణ 555 మార్కులతో మండల ద్వితీయ ర్యాంక్, ధనావత్ బిందు 554 మార్కులతో తృతీయ ర్యాంకు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి భిక్షపతి, సీనియర్ ఉపాధ్యాయలు గుడిపాటి కోటయ్యలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ పాల్గొన్నారు.

## మండల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/చింతలపాలెం** : పదవ తరగతి వార్షిక ఫలితాలలో చింతలపాలెం మండల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. మండల వ్యాప్తంగా మొత్తం 244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 240 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 98.36 శాతం ఫలితాలను నమోదు చేశారు. మండలంలోని 9 పాఠశాలలకి, ఏడు పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించాయి. వాటిలో జడ్పిహెచ్ఎస్ వెంకటనరసింహాపురం (దొండపాడు), కెజిబివి చింతలపాలెం, అరుణోదయ హైస్కూల్ దొండపాడు, కేరళ ప్రైమరీ స్కూల్ దొండపాడు, డిఎవి శ్రీవిష్ణువిద్యానికేతన్ హైస్కూల్ దొండపాడు, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ దొండపాడు, సీతా మెమోరియల్ హైస్కూల్ చింతలపాలెం పాఠశాలలు ఉన్నాయి. మండల టాపర్‌గా సీతా మెమోరియల్ హైస్కూల్ (చింతలపాలెం)కు చెందిన విద్యార్థి ఎ. వర్షిని 578 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన ఉపాధ్యాయులను అభినందించారు.

## సత్తాచాటిన నారాయణ విద్యార్థులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణ విద్యార్థులు సత్తాచాటారు. సాయి శ్రోనితురెడ్డి 592/600 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం రమేష్ రెడ్డి మాట్లాడుతూ సాయి శ్రోనితు రెడ్డి అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నారాయణ పాఠశాలలో క్రమశిక్షణ, పట్టుదల గల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, అకాడమిక్ టీం నాగరాజు, వెంకన్న, ఉపాధ్యాయులు శ్రీధర్, సైదులు, ప్రభాకర్, ప్రవీణ్, రవీందర్, గోపి, నాగయ్య, రవీందర్ పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ లైన్స్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం రాత్రి స్థానిక నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.2026/27 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్.సూర్యచంద్రరావు,కార్యదర్శిగా అండెం వెంకన్న,కోశాధికారిగా పోతుల శ్యామ్ ఎన్నికయ్యారు.కార్యవర్గంలో మరికొందరు సభ్యులు కూడా ఉన్నారు.